ఆంధ్రజ్యోతి
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.9, కనిష్ఠం 23.1
నిజామాబాద్
జిల్లా వార్తలు
3
బుధవారం 18 సెప్టెంబరు 2024



• నగరంలోని గణపతుల బావి వద్ద..



• ఆర్మూర్‌లో..





• యంచ గోదావరిలో..





గణపతి బప్పా మోరియా

- ఉత్సాహంగా సాగిన నిమజ్జన శోభాయాత్ర
- పురవీధులగుండా సార్వజనిక్ రథయాత్ర
- జిల్లా వ్యాప్తంగా శోభాయాత్రలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవం మంగళవారం ఉత్సాహంగా సాగింది. గణపతి బప్పా మోరియా.. జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై.. అంటూ భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించి గంగమ్మ సన్నిధిలో నిమజ్జనానికి తరలించారు. మేళతాళాలు, మహిళల మంగళహారతులు, యువత కేరింతలు, నృత్యాల మధ్య గణేశుడి శోభాయాత్ర కనుల పండువగా సాగింది. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సార్వజనిక్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్‌వార్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలను చేశారు. వినాయక నిమజ్జన యాత్రను కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్డీవో రాజేంద్రకుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి శోభాయాత్ర రథాన్ని సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు గణేష్ జెండా ఊపి ప్రారంభించారు.

-న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్



• నగరంలో సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శోభాయాత్ర



బోధన్‌లో గణేష్ లడ్డూను అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శనరెడ్డి





• నిమజ్జన శోభాయాత్రను కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తున్న కలెక్టర్, సీపీ



డొంకేశ్వర్‌లో కర్ర సత్యగణపతి శోభాయాత్ర..



నగరంలో గణేష్ శోభాయాత్ర



ఆర్మూర్‌లో గణేష్ శోభాయాత్ర



యంచ గోదావరికి గణేష్ నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులు



ప్రాజెక్టు నీటి మట్టాన్ని తిలకిస్తున్న షబ్బీర్ అలీ, అధికారులు

ఎస్సారెస్పీని సందర్శించిన షబ్బీర్ అలీ

మెండోర, సెప్టెంబరు17: ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటి వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వివరాలు, వరద గేట్ల ద్వారా విడుదల అయిన నీటి వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2007లో విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నాలుగో టర్బోయిన్‌ను అనాడు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో జెన్‌కో అధికారులతో మాట్లాడారు. ప్రతీ సంవత్సరం టార్గెట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడంతో నిరంతరం శ్రమిస్తున్న అధికారులను సిబ్బందిని షబ్బీర్‌అలీ అభి నందించారు. విద్యుత్ తయారీ మరింత అదనంగా ఎలా చేయవచ్చునని అడిగితెలుసుకున్నారు. కాగా, జెన్‌కో అధికారులు షబ్బీర్‌అలీని శాలువ, పూలబొకేతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంగిరి చందు, బద్దం అశోక్, మౌలాన, మంతెన గంగారెడ్డి, శాంతి, సీతారాం, అర్జున్, శారూక్, ఇమ్రాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 17: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నందున కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్ర విలీనానికి ముందు తెలంగాణ పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి అసువులు బాసిన అమరులందరికి నేతలు నివాళులర్పించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకే అప్పటి నేతలు పోరాటాలు చేశారని మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన అప్పటి ప్రధాని నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ వారి చర్యలను మరువలేనివన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, వేణురాజ్, రత్నాకర్, విపుల్‌గౌడ్, నరేందర్, భూపాల్, బొబ్బిలి రామకృష్ణ, వెంకటేశ్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.



• గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

- పూర్వికుల త్యాగాల ఫలితమే రాష్ట్ర ఏర్పాటు
- తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను అమలు చేస్తోంది
- ప్రజాపాలన దినోత్సవంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్



• మాట్లాడుతున్న ఈరవత్రి అనిల్

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర మరువ లేనిది

నిజామాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర మరువలేనిది. మన పోరాట చరిత్ర, పూర్వికుల త్యాగాలు, మన రాష్ట్ర వారసత్వం మన పండుగను ఒకనాడు స్వేచ్ఛగా జరుపుకోలేని పరిస్థితిని తెలంగాణ చవి చూసింది. నేడు సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తున్నాం. తెలంగాణ చరిత్ర పుటల్లో 1948 సెప్టెంబర్ 17 సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు' అని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కూలీ నుంచి రైతు వరకు కార్మికుడు నుంచి శ్రామికుల వరకు ఆడబిడ్డల నుంచి యువత వరకు ఆయుధాన్ని చేతబట్టి సాయుధ పోరాటం చేశారని అన్నారు. తెలంగాణకు బానిసత్వం నుంచి పెత్తం దారీతనం నుంచి రాచరికం నుంచి విముక్తి కల్పించిన రోజే సెప్టెంబరు 17 అని ఆయన అన్నారు. ఈ రోజు త్యాగాలకు ప్రతీక అని పోరాటాలకు స్ఫూర్తి అని తెలంగాణ ప్రజల తిరుగుబాటును ప్రపంచానికి చాటి చెప్పిన దినమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ నేత సోనియాగాంధీ చొరవతో జూన్ 2, 2014న ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఏడు దశాబ్దాల పోరాటం ఫలించి స్వరాష్ట్రం ఆవిర్భవించిన రోజు అని ఆయన అన్నారు. జూన్ 2 కంటే తెలంగాణకు సెప్టెంబర్ 17 గొప్ప చారిత్రక దినమని ఆయన అన్నారు. గత పదేళ్లలో నియంతృత పాలనలో ప్రజలు విసిగి వేసారారని ఆయన అన్నారు.

గ్యారంటీలను చూసి ప్రజలు గెలిపించారు..

కాంగ్రెస్ విజయ సంకల్ప భేరిని మోగించి ఇచ్చిన గ్యారంటీలను చూసిన ప్రజలు గెలిపించారని అన్నారు. ప్రజాపాలనకు డిసెంబర్ 3, 2023నాడు ప్రజలు నాంది పలికారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇనుప కంచెలను తొలగించామన్నారు. స్వేచ్ఛకు ప్రాణం పోశామని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధ పాలనకు నాంది పలికామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు అయ్యిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 958 మందికి ఉచిత వైద్యం లభించిందన్నారు. ఆడబిడ్డల కష్టం తీర్చాలని 1200 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ప్రస్తుతం 500లకే అందిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఈ పథకం కింద 2లక్షల 25వేల 992 మందికి లబ్ధిచేకూరిందన్నారు. పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కోసం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 14.31లక్షల కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగన్‌వార్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, అదనపు సీపీ కోటేశ్వర్‌రావు, జడ్పీ సీఈవో ఉషా, నిజామాబాద్ ఆర్డీవో పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఈరవత్రి అనిల్

గల్ఫ్ కార్మికులను నిరాశ పరిచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు17: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాల్సింది పోయి ప్రభుత్వం వారి ఆశలను నిరాశ పరిచిందని ప్రవాస భారతీయ హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహంనాయుడు అన్నారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీలోపు సమగ్ర ఎన్‌ఆర్‌ఐ పాలసీ గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాట్లు చేస్తామని ఇచ్చిన హామీని వదిలేసి తూతూ మంత్రంగా జీవోనెంబర్ 205ను విడుదల చేసి గల్ఫ్ కార్మికుల ఆశయాలను అడియాసలు చేసిందని విమర్శించారు.

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 17: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం అధికారికంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్మికులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారికి ఉపాధిని కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయని అదనపు కలెక్టర్ అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దేశం పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కానం విశ్వకర్మ అని ఆయన కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా ఈ జయంతి వేడుకలను కొనసాగిస్తుందన్నారు. అర్హులైన అన్ని కుల వృత్తులు చేతివృత్తులు చేసుకునే వారి కోసం కేంద్ర ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ గ్యారేజీలో చోరీకి విఫలయత్నం

నవీపేట,సెప్టెంబరు 17: మండల కేంద్రంలోని బాసర రోడ్డు మూలమలుపు వద్ద శుక్రవారం రాత్రి షేక్.వలీకి చెందిన ట్రాక్టర్ గ్యారేజీలో గుర్తు తెలియని దుండగుడు చోరీకి విఫలయత్నం చేశాడు. అర్ధరాత్రి సమయంలో గ్యారేజీ లోపికి ప్రవేశించిన దుండగుడు అందులో ఉన్న ట్రాక్టర్‌ను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నిస్తూ షెడ్డులో ఉన్న రెండు కార్లను ఢీకొట్టడంతో అవి దెబ్బతిన్నాయి. పక్కనే ఉన్న జీపీకి చెందిన బోరు మోటారు స్టాటర్ బోర్డు సైతం ధ్వంసమైంది. దీంతో దుండగుడు ట్రాక్టర్‌ను అక్కడే వదిలేసి పారిపోయాడు. ఈ విషయం షెడ్డులో ఉన్న సీసీ కెమెరాలో నమోదైంది.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

రుద్రూరు, సెప్టెంబరు 17: పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని రుద్రూరు ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల సమీకృత కార్యాలయం ఆవరణలో ఆయన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజేశ్వర్, ఏపీఎం భాస్కర్, రుద్రూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ గంగాధర్, మాజీ జడ్పీ టీసీ గంగారాం, మాజీ ఎంపీసీలు, సొసైటీ మాజీ చైర్మన్ పత్తి రాము, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, సీసీలు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల చెక్కుల పంపిణీ

మోర్తాడ్, సెప్టెంబరు 17: మోర్తాడ్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పంట రుణాలు మాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాల చెక్కులను సొసైటీ చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్నలు పంపిణీ చేశారు. రైతులు పంట రుణాలను సద్వినియోగం చేసుకొని మండలంలో రుణాలు చెల్లించాలని చైర్మన్ అన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు

ఏర్గట్ల, సెప్టెంబరు 17: మండల కేంద్రంలోని గౌడ సంఘానికి చెందిన ఎల్లమ్మ ఆలయానికి ఎస్‌డీఎఫ్ నుంచి 2లక్షల50వేలు నిధులు మంజూరీ కాగా అట్టి ప్రొసిడింగ్ కాపీని కాంగ్రెస్ నాయకులు సంఘ సభ్యులకు అందజేశారు. నిధులు మంజూరికి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునిల్ కుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నెల మురళి గౌడ్, ప్రసాద్‌గౌడ్, రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా నంబీ శ్రీనివాస్

వేల్పూర్, సెప్టెంబరు17: మండలంలోని మోతె గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నంబి శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్టు పీఆర్టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు బోడ దేవనందం, సీవీ.నర్సింహరావు తెలిపారు. ఈ సందర్భంగా నంబి శ్రీనివాసును మండల పీఆర్టీయూ నాయకులు అభినందించారు.

బోధన్‌లో రక్తదానం

బోధన్‌రూరల్,సెప్టెంబరు 17: రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక బాలరాజు అన్నారు. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఏకచక్రేశ్వరాలయంలో పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్, మాజీ కౌన్సిలర్‌లు రామరాజు, ధర్మపురి, నాయకులు అరవింద్, వాసు, సందీప్, పవన్, గంగాదర్, వేణు, ప్రశాంత్, గౌతం, వెండి గంగాధర్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ట్రాలీ అద్దం ధ్వంసం చేసిన కౌన్సిలర్

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు17: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆటో ట్రాలీ అద్దాన్ని కౌన్సిలర్ బారడ్ రమేష్ ధ్వంసం చేశారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం అనంతరం నూతనంగా కొనుగోలు చేసి న చెత్త సేకరణ నూతన ఆటో ట్రాలీలను ప్రారంభించడానికి ఉంచగా ఆకస్మాత్తుగా కౌన్సిలర్ రమేష్ రాయితో ఓ ఆటో ట్రాలీ అద్దాన్ని ధ్వంసం చేశారు. గత 20రోజుల కిందట మున్సిపల్ పరిధిలో చెత్తసేకరణ కొరకై వాహనాలను కొనుగోలు చేసి మున్సిపల్ పేరిట రిజిస్ట్రేషన్‌లు చేసి మంగళవారం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ప్రారంభించే సమయంలో ఆకస్మాత్తుగా ట్రాలీ అద్దాలు ధ్వంసం చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. ఈ విషయమై కౌన్సిలర్‌లు, కమిషనర్ నిలదీయగా తన వార్డుకు చెత్తసేకరణకు ఆటోను పంపడంలేదని సమా ధానం ఇచ్చారు.దీంతో కమిషనర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరియైన పద్దతి కాదని, మార్గదర్శకంగా ఉండాల్సినవారే దాడులకు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు.


బాలుడి కుటుంబాన్ని పరామర్శ

ముప్కాల్, సెప్టెంబరు17: బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామా నికి చెందిన రాకేష్ అనే బాలుడిని ఇటీవల కొంత మంది దారుణంగా హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ మంగళవారం మండ లంలోని చిట్టాపూర్ గ్రామంలోని మృతుడు రాకేష్ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. రాకేష్‌ను హత్య చేసిన వ్యక్తులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తానని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బషీరాబాద్‌లో మొక్కలు నాటిన ప్రత్యేక అధికారి

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 17: ఏక్‌పేడ్ మాకేనామ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బషీరాబాద్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి బి చంద్రశేఖర్ గ్రామంచాయితీ ఆవరణలో మొక్కలు నాటారు. తెలంగాణ ప్రజాపరిపాన 'దినోత్సవాన్ని పురస్కరించుకుని మొదట గ్రామపంచాయితీ ర్యాలయంలో ఆయాన జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సక్కరం అశోక్, నాయకులు శ్రీరాముల మురళి, సుమన్ ఎన్నెలపాల్గొన్నారు.





జిల్లా అంతటా ఘనంగా ప్రజా పాలన దినోత్సవం


జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్


వేల్పూర్ ఎంపీపీ కార్యాలయంలో ..


సీపీ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న సీపీ

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 17: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నందున జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్ర విలీనానికి ముం దు తెలంగాణ పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి అసువులు బాసిన అమరులందరికి నేతలు నివాళులర్పించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకే అప్పటి నేతలు పోరాటాలు చేశారని మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ వారి చర్యలను మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, వేణురాజ్, రత్నాకర్, విపుల్‌గౌడ్, నరేందర్, భూపాల్, బొబ్బిలి రామకృష్ణ, వెంకటేశ్, ముత్యంరెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, నాయకులు పోల శ్రీనివాస్, సతీష్, గోవర్ధన్ స్వామి, వసుమతి దేవి, నటరాజ్‌గౌడ్, దినేష్‌బాబు,గురుచరణ్, తదితరులు పాల్గొన్నారు.

● నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ దండు నీతూకిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.

● టిడిపి ఆధ్వర్యంలో

ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయం ఆవరణలో పార్లమెంటరీ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, శంకర్, నర్సింలు, నర్సింహా, పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజాగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో సాయిరాం, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రాజగంగారాం, పంచా యతీరాజ్ కార్యాలయంలో డీఈ కిషన్‌నాయక్‌లు జెండాను ఎగుర వేశారు.

బోధన్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం బోధన్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రుద్రూరు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రుద్రూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు మండల బీజేపీ అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ, మండలం, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిష్, ఆర్ఐ అశోక్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో కలిసిన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో జాతీయ పతకాన్ని ఎగుర వేయాలని ఆదేశించడంలో అన్ని ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలల్లో జాతీయ పతకాన్ని అధికారులు, ప్రధానోపాధ్యాయులు మంగళవారం ఎగుర వేశారు. సిరికొండలో బిజెపి ఇచ్చిన పిలుపు మేరకు విముక్తి దినోత్సవం పేరుతో మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి ముువ్వన్నెల జండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గోన్నారు.

పెద్దబజార్:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విముక్తికై అమరులైన త్యాగమూర్తులను స్మరించుకుంటూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్ని: చందూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవంను వైభవంగా నిర్వహించారు. విండో చైర్మన్ అశోక్ యాదవ్ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కల్లూరి రాంరెడ్డి, కర్లం సాయిరెడ్డి, కొత్తోల్ల శ్రీనివాస్, మాదరపు రాంరెడ్డి, దశరథ్ రెడ్డి, ఎంపీడీవో నీలావతి, కార్యదర్శి శ్రీనివాస్, అర్కల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

డొంకేశ్వర్: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షైమద్‌హుస్సెన్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విద్యాసాగర్, పంచాయతీ కార్యాఅయల్లో కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, చిన్నారెడ్డి, బోడమీది బాలకిషన్, వైస్‌చైర్మన్ ము న్న, రింగుల భూషణ్, జిమ్మి రవి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గ్రంథపాలకులు రాజారెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ తారకం, రాజేశ్వర్, అభిలాష్, భాగ్యలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీలలో, సొసైటీల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు అధికారులు ఎగురవేశారు.

ధర్పల్లి:మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలకృష్ణ, తహశీల్దార్ మాలతి, ఈవో సైఫొద్దీన్, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ జాతిపిత ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రసంగిస్తూ.. చాకలి ఐలమ్మ, రావి నారాయణ రెడ్డి, భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, ధర్మభిక్షం గౌడ్ లాంటి ఎందరో మహనీయులు సాయుధ రైతంగా పోరాటలు చేసి నిజాం పాలన నుంచి విముక్తి కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు, కాంట్రాక్టు అధ్యాపకులు, విద్యార్థులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుప్పాల నరేష్, బోగ దేవేందర్, మురళీగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఒడ్యాల రాములు, వీడీసీ అధ్యక్షుడు జక్కం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో తెలంగాణ పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేష్, 17గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రుద్రూరు:మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ బర్మావత్ తారాబాయి, ఐకేపీ కార్యాలయం, రుద్రూరు గ్రామ పంచాయితీ కార్యాలయం, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఖిల్లా:జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఉషా, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు. నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సీపీ కల్మేశ్వర్ సింగన్‌వార్ జాతీయ పతాకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో జాతీయ జెండాను మేనేజర్ రాజప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నవీపేట: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నాగనాథ్, మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వెంకట రమణ, ఐకేపీ కార్యాలయం ఆవరణలో మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, నవీపేట సొసైటీ ఆవరణలో చైర్మన్ అబ్బన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు బూరోల్ల అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుండారం శేఖర్, ఇన్‌చార్జీ కార్యదర్శి రవి, డైరెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మోస్రా: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని చింతకుంట, గోవూర్, చే నెంబర్ తండా, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్, పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్య, మండల పరిషత్‌లో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సందీప్, జాతీయ జెండాను ఎగురవేశారు.

వేల్పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం మండల గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధశాఖల ప్రభుత్వ కార్యాలయాలల్లో, పంచా యతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం వివిధ గ్రామాలలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సిరికొండ: తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో కలిసిన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో జాతీయ పతకాన్ని ఎగుర వేయాలని ఆదేశించడంలో అన్ని ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలల్లో జాతీయ పతకాన్ని అధికారులు, ప్రధానోపాధ్యాయులు మంగళవారం ఎగుర వేశారు.

'సెప్టెంబరు 17 ముమ్మాటికి విద్రోహ దినమే'


పీఆర్టీయూ భవన్‌లో మాట్లాడుతున్న ప్రజాపంథా నాయకులు మల్లేష్


ఏర్గట్లలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు


భీమ్‌గల్‌లో...

పెద్దబజార్, సెప్టెంబరు 17: సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని (ఏఐకెఎంఎస్) అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు బెల్ల మురళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన భూమయ్య మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల దోపిడి దౌర్జన్యాలను ప్రతిఘటిస్తూ దొరల, భూస్వాముల దోపిడిని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. తెలంగాణలో రూ.10లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆనాటి పోరాటంలో ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణగౌడ్, సుప్రియ, గంగాధర్, రాజు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: భూమి, భుక్తి,విముక్తి కోసం జరిగిన మహోత్తరమైన శ్రామిక విముక్తి పోరాటామే తెలంగాణ సాయుద రైతాంగ పోరాటమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సెక్రటరియట్ సభ్యులు వి.ప్రభాకర్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సెప్టెంబర్ 17 విద్రోహ దినోత్సవ వారోత్సావాల్లో బాగంగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.తెలంగాణ ప్రాంతంలో 1946 నుండి 1951 వరకు నైజాం పాలకులు, దేశ్‌ముఖ్‌లు, జమీందారుల దోపిడి,దౌర్జాన్యాలు, వెట్టిచాకిరి, బానిస విధానానికి వ్యతిరేకంగా విరోచితంగా సాయుద రైతాంగ పోరాటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రామకృష్ణ,రమేష్,దామోదర్,బాబన్న,రమేష్,ఆశీష్,కిషోర్ తదితరులు పాల్గోన్నారు.

బోధన్‌రూరల్: సెప్టెంబర్ 17 విమోచనం కాదు, విలీనం కాదు ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ 1947ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర వచ్చినప్పటికి తెలంగాణ నైజాం పాలనే కిందనే ఉందన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమురయ్య, నందగిలతో పాటు అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, నాగమణి, బీపాషా బేగం, రవి, వైద్యనాథ్, తస్వీర్, లతీఫ్, అరుణ, మౌనిక, నాగేశ్వర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమ్‌గల్ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయజెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కన్నెప్రేమలత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ షఫీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బోదిరే స్వామి జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జెజెనర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీసెల్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, బీసీసెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, వాక మహేష్, వేముగంటి రాజేశ్వర్, సతీష్, నవీద్, అజార్, జి.శన్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సెప్టెంబరు 17: మూమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా నాయక పడు సాయాగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన డిచ్‌పల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ.. కమ్యూనిస్ట్, గెరిల్ల పోరాటం ఉన్నత దశకు చేరిన తరు ణంలో తెలంగాణలో ఫ్యూడల్ నిజాం రజాకార్లు ఓటమి దశలో ఉన్న పరిస్థితుల్లో జమీందార్లు పల్లెలను విడిచి పట్టణాలకు పారిపోయిన నిజాం ప్రభువుతో రాజీ చేసుకొని నెహ్రూ, పటేల్ సైన్యం తెలంగాణపై మిలిటరి యాక్షన్ జరిపిందన్నారు. నిజాం 3రోజులలో లొంగిపోయే వి దంగా ఒప్పందం చేసుకొని నజరనాలు రాజ్ ప్రముఖ బిరుదు అందు కున్నడన్నారు. తెలంగాణ ప్రజలు సెప్టెంబరు 17ను తెలంగాణ సా యుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన రోజుగా జర పాలని కోరారు. ఈవిలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు మురళి, రాజేందర్, మోహన్, రాందాస్, సుగుణ, లక్ష్మీ, గంగాధర్ సుజాత పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఏర్గట్ల: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎలేటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తూ చరిత్రను దాచడానికి ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొండ గణశ్యామ్, ఆనందం గంగేశ్వర్, గుండ విఠల్, జక్కని వంశీ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి పాఠశాలలో పాము కలకలం

● ప్రహరీ లేక పాములు, పశువులు సంచారం ● ఇబ్బందుల్లో విద్యార్థులు


పాఠశాల ప్రాంగణంలో పామును చంపిన దృశ్యం

కోటగిరి,సెప్టెంబరు 17: కోటగిరి మండల కేంద్రంలోని మాలివాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాగుపాము రావడం కలకలం రేపింది. పాఠశాల పక్కన అడవిని తలపించే విధంగా పొదలు, ముళ్ల చెట్లు పెరిగిపోవడంతో తరుచు పాములు సంచరిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పామును గమనించిన ఉపాధ్యాయుడు దానిని చంపివేయించారు. పాఠశాలకు విద్యార్థులను పంపాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. పాఠశాల ప్రాంగణం అంత చిట్టడవిని తలపిస్తుండడంతో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బ్రోచర్ ఆవిష్కరించిన టీయూ రిజిస్ట్రార్

డిచ్‌పల్లి, సెప్టెంబరు 17: ఈ నెల 25న కామర్స్ విభాగం మరియు టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ బెంగళూర్ సంయుక్తంగా నిర్వహించే క్లిక్ లెర్న్ టీచ్ ప్రైమ్ కార్యక్రమ బ్రోచర్ ను మంగళవారం టీయూ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్క్ షాపు డైరెక్టర్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి మాట్లాడుతూ.. డిగ్రీ మరియు పీజీ స్థాయిలో బోధించే కామార్స్ అధ్యాపకులకు మారిన సిలబస్ లో నూతన క్రియల ను సాంకేతికంగా సులభ పద్దతిలో బోధించే పద్దతులను తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టీయూ అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న కామార్స్ అధ్యాపకులు సెప్టెంబరు 23లోపల రిజిస్ట్రేషన్ చేసుకొన్నామ అవకాశం సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ బ్రోచర్ విడుదల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆరతి, డా.శ్రీనివాస్, శ్వేతా, గంగాధర్ లె పాల్గొన్నారు.

వరి పంటకు సుడిదోమ నివారణ చర్యలు

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు17: మండలంలో వరి పంటకు సుడిదోమ తెగులు సోకిందని దీని నివారణకు రైతులకు వ్యవసాయాధికారిణి దేవిక సలహాలు, సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని చింతలూర్ గ్రామంలో సుడిదోమ సోకిన వరి పంటను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. సుడి దోమ బ్యాక్టీరియ ఎండకు తెగులు సోకిందని, సుడి దోమ నివారణకు ముందును పిచికారి చేయాలని, ఎండకు తెగులుకు అగ్రిమైసిన్‌ను పిచికారి చేసినట్లయితే తెగుళ్ల, సుడిదోమను నివారించవచ్చని రైతులకు సూచించారు. వరి పొట్టదశలో పోటాస్ వేసినట్లయితే తెగుళ్ల తట్టుకునే శక్తి రావడమే గాకుండా గింజలో పాలుపోసుకొని గింజ బరువు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలిప్యాక్ సింగిల్‌సిండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, ఏఈవో శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అంతటా గణేష్ నిమజ్జనం ప్రశాంతం


ఇందల్వాయి- గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథులు


బోధన్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


జైభారత్ యూత్ శివాజీనగర్


ఉమ్మెడలో నిమజ్జనానికి వచ్చిన డీపీవో,ఏసీపీ


దుబాయిలో గణేష్ ఉత్సవాలు..


కామారెడ్డి జిల్లా లింగంపేటలో..


ఆర్మూర్‌లో..


బాల్కొండలో..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు డివిజన్ మండల గ్రామాల్లో నిమజ్జనంలో అధికారులు,నాయకులు,యువకులు, మహిళలు భారీ సంఖ్యలలో పాల్గొని గణపతి బప్పామొరియా అంటు గణనాథులను నిమజ్జనం చేశారు.

ఖిల్లా, సెప్టెంబరు 17: జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం గణేష్ నిమజ్జనం జరిగింది. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లో ఈ నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా ఒకేరోజు ఉండటంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లాలోని రెండువేల మంది పోలీసులతో బందోబస్తు కొనసాగించారు. వీరితో పాటు శిక్షణ పొందిన ట్రైనీ కానిస్టేబుళ్లు, ఎస్సైలను కూడా బందోబస్తుకు ఉపయోగించారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగే విధంగా చూశారు. నిమజ్జనం సందర్భంగా పలు గ్రామాల పరిధిలో చెరవులు, వాగుల్లో ఏర్పాట్లను చేశారు. ప్రధానమైన విగ్రహాలన్నీ గోదావరిలో నిమజ్జనం చేశారు. నవీపేట మండలం యంచ, నందిపేట మండలం ఉమ్మెడ వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. భారీ క్రేన్‌లను ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పెద్ద విగ్రహాలన్నీ ఈ రెండు ప్రాంతాలకు తరలించి నిమజ్జనం చేశారు. అన్ని నిమజ్జనం జరిగే చోట్ల ఫ్లడ్ లైట్‌లను ఏర్పాటు చేసి నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూశారు. గోదావరి ఎక్కువగా నిండి ఉండటం, బ్యాక్ వాటర్ ఎక్కువగా ఉండటం వల్ల యంచ, నందిపేట ఉమ్మెడ వద్ద గజ ఈతగాళ్లను కూడా ఉంచారు.


ధర్పల్లిలో..


మెండోరాలో..


యంచ గోదావరి వద్ద..


నిమజ్జనానికి తరలిన పద్మానగర్ మహిళలు


గణేష్ నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ బస్వారెడ్డి


భీమ్‌గల్‌లో..

ఘనంగా విశ్వకర్మ జయంతి


భీమ్‌గలలో విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు17: ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వకర్మ భగవానువుడికి పూజ, శోభయాత్ర నిర్వహించిన అనంతరం విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంచిర్యాల స్వామి, కత్రాజీ స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: భీమ్‌గల్‌పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వర్ణకార సంఘం సభ్యులు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవీపేట: విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు భూమాచారి, కాళిదాసు, శ్రీధర్, కృష్ణ, ప్రకాష్, బ్రహ్మయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

ఏర్గట్ల: మండల కేంద్రంతో పాటు తాళ్లరాంపూర్ గ్రామంలో మంగళవారం విశ్వకర్మజయంతి వేడుకలను విశ్వబ్రహ్మణ సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వ కర్మ భగవానునని,ఆశీస్సులు అందిరపై ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సజ్జనపురవి, ససుగుల చిరంజీవి, వెంకటేష్, రమేష్, బ్రహ్మయ్యరత్నయ్య, నరసింహాచారి, బెజ్జారపు భాను తదితరులు పాల్గొన్నారు

కమ్మర్‌పల్లి: విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతివేడుకలను మండలంలో హసాకొత్తూర్, బషీరాబాద్ తదితర గ్రామాలలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. హసాకొత్తూర్ కమిటీ అధ్యక్షుడిగా మారుపాక కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మంచిర్యాల భాస్కర్, కార్యదర్శిగా శ్రీగడ్డి రమేష్, సంఘసభ్యులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద విశ్వకర్మ భగవాన్ చిత్రపటా నికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చిరంజీవి, శ్యామ్, శ్రీనివాస్, సంజయ్, మోహన్, నవీన్, అశోక్, నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దబజార్: భారతీయ మజ్దూర్‌సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే పాల్గొని స్వర్ణకారుల పతకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే ఏకైక పార్టీ బీజేపీ అని, చేతి వృత్తుల వారికి నరేంద్రమోదీ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సంఘ్ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పెర్కిట్: విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం పెర్కిట్ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గద్దె గంగాధర్; ప్రధానకార్యదర్శి పాల్గొన్నారు.

సీఎం నిర్ణయం పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇందల్వాయి,సెప్టెంబరు 17: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందల్వాయి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేయడం వల్ల ఆనందం వ్యక్తం చేశారు. గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కోసం కమిటీని నియమించనున్నారని ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులు స్వీకరించి బతుకుదెరువు కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లిన కార్మికులు అక్కడ పడుతు న్న బాధలు ఇతర కారణాల వల్ల మృతి చెందిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని వారిని ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ సంక్షేమం కోసం ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అంద నుందని తెలిపారు. ఈ ప్రతిపాదనను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పలు మార్లు సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్‌బిసి గంగాధర్, రాజేందర్, గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం


తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 17: తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడాన్ని నిరసిస్తూ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంకిషన్ రావు, నగర మేయర్ దండు నీతూకిరణ్ పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ రాజధానిగా దక్కన్ పీటం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సిర్పరాజు, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రవి చందర్, ఎనగందుల మురళి, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయంలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని సంకల్పించిన చోట కాం గ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి తెలంగాణ కవులు, మే ధావుల ఆత్మాభిమానాన్ని కించపరిచారని మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు.ఈ నిరసనలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ గత్, మాజీజడ్పీటీసీ చౌట్‌పల్లి, రవి, సొసైటీ ఛైర్మన్ నర్సయ్య, కౌన్సిలర్‌లు నర్సయ్య, నాయకులు శర్మనాయక్, మూత లిం బాద్రి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని బోర్గం(కె) గ్రామంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ అధిష్ఠానం సూచన మేరకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుక్కి సుధాకర్, గోపు రంజిత్, తిర్మల నర్సా గౌడ్, గంగాధర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో తెలంగాణ రాష్ట్ర బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, మాజీజడ్పీటీసీ సంతో ష్, కౌన్సిలర్‌లు లింబాద్రి గౌడ్, గంగా మోహన్‌చక్రు, మాజీసొసైటీ ఛైర్మన్ నచ్చు చిన్నారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, పోల సుధాకర్, పృథ్వీ, జన్నెపల్లి రంజిత్, మీరశ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రవి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాల్సిన చోట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటర్నింగ్ కమిటీ సభ్యులు పెరిక రామకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్‌లు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బర్మ చిన్న నర్సయ్య, వైస్ ఛైర్మన్ సింగసారం గంగారాం, రాజారం సహదేవ్, గడ్డె గంగారాం, లక్కం నర్సయ్య పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర డా.బీఆర్ అంబేడ్కర్ సచివాలయం ఎదుట తెలం గాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం సరికాదని, ఈవిషయంలో రేవంత్‌రెడ్డి పునరా లోచించాలని మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ డిమాండ్ చేశారు.ఈసందర్భంగా బాజిరెడ్డిజగన్ మాట్లాడుతూ ..సీఎం రాష్ట్రంలో బ్లాక్‌మేల్ రాజకీయలు చేస్తున్నడని, ప్రజా సంక్షేమం పక్కన పెట్టి రెచ్చగొట్టే రాజకీయలు చేస్తున్నడని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల సీనియర్ నా యకులు సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.

పులిపిరికి అరుదైన చికిత్స

» ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు


పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు.నిజామాబాద్ జిల్లా, హోటల్ హరిత ఇందూర్, పంచవటి మెగా మార్ట్ పైన, రైల్వే స్టేషన్ ఎదురుగా నిజామాబాద్ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం ఆదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. బుధ గురువారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లు లోని సంప్రదించాలన్నారు.

పక్షోత్సవాలు విజయవంతం చేయాలి

మాక్లూర్,సెప్టెంబరు17: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో క్రాంతి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ తాహి సేవ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్య క్రమాలు నేటి నుంచి అక్టోబర్ 2వ తేదీ వర కు ఉంటాయని, కా ర్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవం తం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

పీజీటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి, సెప్టెంబరు 17: మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రసాహెబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ మ్యాథ్స్ 2 పోస్టులు, బోటనీ, జువాలజీ, ఇంగ్లీష్ ఒక్కోక్క పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. టీజీటీ మ్యాథ్స్ ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పీజీటీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులలో పిజి మరియు బీఎడ్, టీజీపీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులలో డిగ్రీ, బీఎడ్ మరియు టెట్ పరీక్ష అర్హత కలిగి ఉండాలని చెప్పారు. ఈనెల 21న దరఖాస్తుకు చివరి తేదీ అని 23న ఇంటర్వ్యూ, డెమో ఉంటుందన్నారు. మిగతా వివరాలకు 9441707278, 9866665604 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు


మామిడిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

మాక్లూర్, సెప్టెంబరు17: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నవీపేట: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం మండలంలోని నవీపేట, జన్నేపల్లి, నాళేశ్వర్‌లలో ఘనంగా నిర్వహించారు. నవీపేటలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సరిన్, వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఆనంద్, రాము,భానుగౌడ్, రాజశేఖర్, రాధ, తదితరులున్నారు.

సిరికొండ: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పుట్టి న రోజు సందర్భంగా సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను బిజెపి మండల నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భిజెపి మండల నాయకులు రాజు,గంగా మురళి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: దేశ ప్రధాని మోదీ జన్మదినంతో పాటు, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల బీజేపీ నాయకులు పంచాయితీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, సూర కిరణ్, కట్కుం అరుణ్, అభినవ్, ప్రదీప్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ నాయకులు మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మోదీ చేసిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.85	రూ.200	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	: రూ.95	రూ.205	రూ. 225

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.75100	రూ.69300	రూ.900

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : ప్రేమికుడు (10.00)
: మత్తు వదలరా (1.30, 7.45, 10.45)
: స్త్రీ-2 (4.30)
స్క్రీన్-2 : ఏఆర్ఎం (తెలుగు 3డి) (12.15, 7.00)
: సరిపోదా శనివారం (3.25, 10.10)
స్క్రీన్-3 : భలే ఉన్నాడే (10.25, 7.30)
: 35-చిన్నకథ కాదు (1.25, 10.30)
: మత్తు వదలరా (4.30)
స్క్రీన్-4 : ఉత్సవం (11.00, 7.15)
: తుంబ్బడ్ (హిందీ) (2.00)
: కళింగ (4.40)
: ది గోట్ (తెలుగు) (10.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : 3 (తెలుగు) (10.20)
: సరిపోదా శనివారం (1.25, 7.20)
: 35-చిన్నకథ కాదు (4.35, 10.30)
స్క్రీన్-2 : ఏఆర్ఎం (తెలుగు 3డి) (4.20)
: 3 (తెలుగు) (7.30, 10.30)
స్క్రీన్-3 : 35-చిన్నకథ కాదు (10.50, 1.50)
: 3 (తెలుగు) (4.35)
: మత్తు వదలరా (7.40)

దేవి : మత్తు వదలరా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ఉరుకు పటేలా (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఏఆర్ఎం (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : సరిపోదా శనివారం (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్